తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
07 జూన్ 2026
పేజీలు : 8



Follow :

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి: సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత

**రామన్నపేట, జూన్ 6 (జనంసాక్షి):**



కక్షిదారులు ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ జి. సబిత పిలుపునిచ్చారు. శనివారం రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జి. సబిత మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయుటకు అవసరమైన చర్యలు, రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులను గుర్తించడం, సంబంధిత పక్షాలకు అవగాహన కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని, సంబంధిత అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్న కుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి. సత్తయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, రామన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, అడ్డగూడూరు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేటు బడి వద్దు- ప్రభుత్వ బడి ముద్దు

### ప్రభుత్వ పాఠశాలలో చేరండి- భవితకు బంగారు బాట వేయండి

**దేవరకొండ, జూన్ 06 (జనంసాక్షి)**



దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అత్యంత విద్యావంతులై, మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, తమ చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పంపాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోటివేట్ చేస్తు శనివారం ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించారు .పట్టణంలోని 3 వ వార్డ్ కౌన్సిలర్ అంకురి సుమలత రాజేష్ లతో ఇంటింటికీ తిరుగుతూ అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంల్ ఉపాధ్యాయ బృందం హెబ్సిబా, హేమ్లా, అంజయ్య, కొండయ్య, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఏసీబీకి చిక్కిన వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్!

### 10000 /-లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ మహిమూద్



**జనంసాక్షి, మిర్యాలగూడ :** పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంఘటన మిర్యాలగూడ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దవూర లో గల జామా మసీదు కి 996.33 గజాల స్థలాన్ని గతం లో కొందరు దాతలు ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం భూమి విలువ పెరగడం తో వారి వారసులు దానిని ఆక్ర మించుకోవడానికి ప్రయత్నించగా,మసీదు నిర్వాహకుడు అట్టి భూమిని వక్ఫ్ బోర్డు లేదా మసీదుకి చెందేలా చర్యలు తీసుకోమని వక్ఫ్ బోర్డు కి లేఖ రాయడం జరిగింది.సదరు వక్ఫ్ బోర్డు వారు అట్టి భూమిని విచారణ చేయమని వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ మొహమూద్ కి చెప్పడం జరిగింది.అట్టి స్థలాన్ని విచారించి సప్లమెంటరీ రిపోర్ట్ ని ఎగ్జిక్యూటివ్ అధికారికి పంపేందుకు 10000 /-లంచం ఇవ్వాలని మసీదు నిర్వాహకుడిని వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ డిమాండ్ చేయగా, మసీదు నిర్వాహకుడు ఏసీబీ అధికారులను సంప్రదించడం జరిగింది. ఏసీబి డిఎస్పీ జగదీశ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి మిర్యాలగూడ బస్టాండ్ లో బాధితుడు 10000 రూపాయలు మోహిమూద్ కి ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణం మందుల వారి కాలనీ లో గల అతని ఇంటిలో ఏసీబీ వారు సోదాలు నిర్వహించారు.నిందితుణ్ణి అరెస్ట్ చేసి నాంపల్లి కోర్ట్ లో హాజరుపరచడం జరిగింది.

## భీమ లింగేశ్వరని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాము :ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, జూన్ 6( జనంసాక్షి )**



మండలంలో ని సంగెం గ్రామ సమీపంలోని భీమలింగం ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు.భీమలింగేశ్వ ర స్వామి దేవాలయం నిర్మాణం కోసం ఇప్పటికే 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, దేవాలయం నిర్మాణం, సమీపంలో బ్రిడ్జి నిర్మాణం 45 కోట్లు ఆ ప్రాంతం అభివృద్ధి చేసుకోవటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తా అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మూసి ప్రక్షాళన చేసి , ఆలయ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని, అన్నారు.ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రం గా తీర్చి దిద్దుతామని అంతకు మునుపు స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. భీమలింగం కు ప్రత్యేక పూజలునిర్వహించారు. చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి,ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు,ఆర్కిటెక్ట్ , ఇతర సిబ్బంది,మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చార బయోమాస్ స్టాక్ పాయింట్ వద్ద అగ్ని ప్రమాదం

**చింతలపాలెం(జనంసాక్షి)**

చింతలపాలెం మండల కేంద్ర పరిధిలోని మేళ్లచెరువు రోడ్డులో పెద్ద కాలువ సమీపంలోని చార బయోమాస్ స్టాక్ పాయింట్ వద్ద నిల్వ ఉంచిన పత్తి కట్టల కుప్పకు నిప్పు అంటుకున్నట్లు సమాచారం.మంటలు రోడ్డు వరకు వ్యాపించి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగింది,ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తె లియరాలేదు.అగ్ని ప్రమాదానికి గల కారణాలు,నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.



## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 06 (జనంసాక్షి)**

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిపామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్ర శాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయా లను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తర లించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారుఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గేదెల దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం-సిఐ డి.మధు

**ఎర్రుపాలెం,జూన్ 06 (జనంసాక్షి):**
గేదెల దొంగతనాలకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర సిఐ డి మధు గేదెల అక్రమ రవాణా దొంగలను హెచ్చరించారు. ఇటీవల గేదెల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో రాజుపాలెం గ్రామానికి చెందిన చప్పిడి రాధాకృష్ణకు చెందిన సుమారు రూ. 1,20,000 విలువైన రెండు గేదెలను దొంగిలించబడ్డాయని ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అతని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టుగా శనివారం ఎర్రుపాలెం సమీపంలోని పెద్ద గోపారం వాహన తనిఖీలు చేస్తుండగా రెండు అశోక్ లేలాండ్ ట్రాలీలలో గేదలను తరలిస్తుండగా నలుగురు దొంగలను అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్టు సిఐ,మధు, ఎర్రుపాలెం,ఎస్సై రమేష్ కుమార్, తెలిపారు. ఈ నలుగురు కంభం సాయి (ఏ వన్) పెనుగొండ వెంకటేశ్వరరావు (ఎ 2) వరుసు గోపాలకృష్ణ (జీ3) ముదరకోల గోపీచంద్ (ఏ-4) లు గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు అలాగే మరో నలుగురు ఈ దొంగతనాలు కేసులో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు వంశి ఏ ఫైవ్ గణేష్ ఏ సిక్స్ మహేష్ (జీ7) అరికట్ల హరిచంద్ర ఏ ఎయిట్ గుంజి పవన్ కుమార్,(ఏ. 9),గా కేసు నమోదు చేశారు. నలుగురు నిందితుల్ని అదుపులో తీసుకోగా ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దొంగల పై బోనకల్లు,చింతకాని, ఏపీ,లోని పెనుగంచిప్రోలు, వైరా, గంపలగూడెం, స్టేషన్లలోవీరిపై మోటార్ల,దొంగతనాలు, గేదెల దొంగతనాలు,పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు.





## తల్లంపాడులో విత్తన దుకాణాల తనిఖీలు

**ఖమ్మం రూరల్, జూన్ 6(జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం లో మండల విత్తన టాస్క్‌ఫోర్స్ అధికారులు విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు శనివారం నిర్వహించారు. ఇన్వాయిస్‌లు, లైసెన్సులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, నకిలీ లేదా అనుమతి లేని విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత హెచ్.టి. పత్తి విత్తనాల విక్రయాలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్, మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నగేష్, ఎస్సై రాయుడు పాల్గొన్నారు.

## కోహెడా అంతర్జాతీయ పండ్ల మార్కెట్ శంకుస్థాపన, బహిరంగ సభ కి బారీగా తరలివెల్లిన రైతులు

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల



**జనంసాక్షి, మిర్యాలగూడ :**
హైదరాబాద్ నగరం లో కోహెడలో ఏర్పాటు చేయనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి రైతులు బారీగా తరలివెళ్లారు.సుమారు 50 బస్సులలో 3000 మంది రైతులు వెళ్లడం జరిగింది. హైదరాబాద్ వెళ్లే బస్సులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిలుకూరు బాలకృష్ణ,మిర్యాలగూడ ఏ డి ఏ జగదీష్ రెడ్డి,ఎ ఓ లు ఋషేంద్రమణి,ఏఈ వో లు గోపి, నరేష్,రమేష్ పార్వతి,అఫ్రిన్ లు పాల్గొన్నారు.

## అతివేగంతో బైక్ ఢీ.. వృద్ధుడు మృతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 6 (జనంసాక్షి):**



మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన విషాదాన్ని మిగిల్చింది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, శ్యామల రామస్వామి (80) వృత్తిరీత్యా మేకల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం ఇంటి బయటకు వెళ్లిన రామస్వామి, తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా జూలూరు వైపు నుంచి అలీనగర్ మీదుగా పెద్దగూడెం వైపు వెళ్తున్న పల్సర్ బైక్ (టీఎస్ 26 సీ 5346) అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామస్వామికి రెండు కాళ్లు, ఎడమ చేయి విరగడంతో పాటు చెవి నుంచి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు శ్యామల బాలనర్సింహ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం శవ పరీక్ష పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## చింతకాని మండలంలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చింతకాని , జూన్ 06 (జనంసాక్షి)**
చింతకాని మండలంలోని పందిళ్లపల్లి, గాంధీనగర్, బొప్పారం, వదనం, నామవరం, పాతర్లపాడు గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్, టిటిసి లేదా అంతకంటే ఉన్నత విద్యార్హత కలిగి ఉండాలి. ఎంపికైన వారికి నెలకు రూ. 8,000 గౌరవ వేతనం అందజేయబడుతుంది. ఆయా పోస్టులకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉండాలి. వారికి నెలకు రూ. 6,000 గౌరవ వేతనం చెల్లించనున్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తులను జూన్ 8, 9 తేదీలలో చింతకాని మండల విద్యాశాఖ కార్యాలయంలో స్వీకరించనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 9, 2026లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 10, 2026న ఎంఆర్వో, ఎంపీడీవో, ఎంఈవోల ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుందని, అనంతరం ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఉన్నతాధికారు లకు పంపించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల జగదీశ్ కుమారుడు కోట్ల జతిన్ కుమార్ (13) అతి చిన్న వయస్సులో గుండెపోటుతో మరణించడం అత్యంత బాధాకరం అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శనివారం వారి స్వగృహంలో చిన్నారి బాలుడి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి కోట్ల జగదీష్ దంపతులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారివెంట సినియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, దూదిపాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. **కొండమల్లేపల్లి, జనంసాక్షి.**

## పార్వతీపురంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

**నిడమానూరు జూన్ 6, జనంసాక్షి**



నిడమానూరు మండలం పార్వతీపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'బడిబాట'కార్యక్రమం సందర్భంగా శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంకతీ రజిత మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆంగ్ల బోధన, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను భవిష్యత్తు ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,నాణ్యమైన మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరిబాబు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనాజిపురంలో చోరీ..

## 12 తులాల వెండి అపహరణ

**మోత్కూర్ జూన్ 6 (జనంసాక్షి)**
మోత్కూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అనాజిపురం గ్రామంలో చోరీ జరిగిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. తాళం వేసి ఊరు వెళ్లిన ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలు కొల్లు నరసమ్మ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 2వ తేదీన ఆమె ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుడు కొల్లు నర్సింగ్ వద్దకు వెళ్లింది. అనంతరం ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించింది. ఇంట్లో పరిశీలించగా బీరువాలో దాచిపెట్టిన 12 తులాల వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మోత్కూర్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామంలో జరిగిన ఈ చోరీ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది.





## మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీ

### పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ఆదేశం

**మర్రిగూడ, జూన్ 6 (జనంసాక్షి)**
దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల పురోగతి, శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. తనిఖీలలో భాగంగా కేసు డైరీలు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, జనరల్ డైరీ, క్రైమ్ చార్టులను పరిశీలించిన డీఎస్పీ, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను మర్రిగూడ ఎస్ఐ బి.రాంబాబు ను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మండలంలో శాంతిభద్రతల పరిస్థితి, ఇటీవల నమోదైన కేసులు, రౌడీ షీటర్ల కదలికలపై కూడా సమీక్ష నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని ఆయుధాగారం, లాకప్ గదులు, సీసీ కెమెరాల



పనితీరు, రిసెప్షన్ నిర్వహణను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరకాల కాంగ్రెస్ వాదికి దక్కని గుర్తింపు

**○శివన్నగూడెం సొసైటీ చైర్మన్ పీఠంపై చిట్యాల రంగారెడ్డి ఆశలు**

**○అర్హతకు పట్టాభిషేకం చేయాలని కోమటిరెడ్డికి ప్రజల విజ్ఞప్తి**



**మర్రిగూడ, జూన్ 6 (జనంసాక్షి)** మండలంలోని శివన్నగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఎఫ్ఎస్‌సీఎస్) చైర్మన్ పదవిపై ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్న సీనియర్ నాయకుడు చిట్యాల రంగారెడ్డి పేరు ఈ పదవికి ప్రధానంగా వినిపిస్తోంది. పార్టీ కష్టకాలంలోనూ జెండాను మోసిన రంగారెడ్డి, ఎప్పుడూ పదవులను ఆశించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేశారని కార్యకర్తలు గుర్తుచేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతిసారీ ముందుండి పనిచేసిన ఆయనకు, ఇప్పుడు సొసైటీ చైర్మన్ పదవి ద్వారా గుర్తింపు ఇవ్వాలని గ్రామ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి.రైతుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన రంగారెడ్డి, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచారని స్థానికులు చెబుతున్నారు. ఆయనకు చైర్మన్ బాధ్యతలు అప్పగిస్తే శివన్నగూడెం సహకార సంఘం మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.అక్షరాస్యత, పరిపాలనా దక్షత, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిగా పేరున్న రంగారెడ్డికి ఈ అవకాశం కల్పించడం ద్వారా పార్టీకి విశ్వాసంతో పనిచేసిన నాయకత్వాన్ని గౌరవించినట్లవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పదవులను కేవలం కొందరికే పరిమితం చేయకుండా, నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పిస్తే పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని వారు పేర్కొంటున్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, అనేక మంది నాయకుల విజయానికి కృషి చేసిన రంగారెడ్డికి కనీసం ఈ నామినేటెడ్ పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు అధిష్ఠానాన్ని కోరుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్షేత్రస్థాయి కార్యకర్తల కష్టాన్ని గుర్తించే నాయకుడిగా పేరుగాంచారని, ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా రంగారెడ్డికి అవకాశం కల్పించి "అర్హతకు పట్టాభిషేకం" చేస్తారని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లో త్యాగం, నిబద్ధత కు గుర్తింపు లభించినప్పుడే వ్యవస్థ బలోపేతం అవుతుందని స్థానికులు పేర్కొం టున్నారు. రంగారెడ్డి విషయంలో ఎమ్మెల్యే తీసుకునే నిర్ణయం పార్టీ కోసం కష్టపడు తున్న ప్రతి కార్యకర్తకు భరోసా, ప్రేరణగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలి

**-నూతన డ్రై క్లీనింగ్ షాపును ప్రారంభించిన సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి**

**పి.ఏ.పల్లి,జూన్ 06(జనంసాక్షి):** యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో ముందుకు రావాలని స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలో నారాయణదాసు గిరి ఏర్పాటు చేసిన నవయుగ ఎలక్ట్రికల్ డ్రై క్లీనింగ్ షాప్ ను ఆయన చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, యువత నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం చాలా అవసరం అని అన్నారు.చిన్న వ్యాపారాలు, వ్యవసాయం,సాంకేతికత ఆధారిత సేవలు వంటి మార్గాలను ఎంచుకోవడం ద్వారా కేవలం ఆర్థికంగా ఎదగడమే కాకుండా,పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవచ్చు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్ సి,ఎస్టి జేఏసీ నాయకులు,పి.ఏ.పల్లి మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ,నారాయణదాసు యాదగిరి,నాగేష్,పేర్ల కొండల్, మల్లికార్జున్, డిపేందర్, వంగాల ఉపేందర్ రెడ్డి,రవి,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి

**హాలియా (జనంసాక్షి):** హాలియా పురపాలక సంఘం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా 6, 7, 8 వార్డుల ప్రత్యేక వార్డు సభలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పురపాలక సంఘం గౌరవ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు అధ్యక్షత వహించారు.చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూఈ 99 రోజుల ప్రణాళికలో హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన వివిధ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్స్, ప్రధాన రహదారులపై వ్యర్థాలను తొలగించే కార్యక్రమాల విజయవంతమైన అమలు, ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని వివరించారు. ప్రసంగ సమయంలో ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ బాక్సులు బదులు జూట్ లేదా గుడ్డతో తయారైన సంచులను వినియోగించాలని, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా అందిస్తున్న ఇంధిరమ్మ ఇల్లు పంపిణీ విధానం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. రవీందర్ రెడ్డి కార్యక్రమంలో ఉహించారు. జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశాల మేరకు 2026 వ్యర్థ నిర్వహణ నిబంధనలు (ఖీబీశ్రీవబ 2026) ప్రకారం మన ఇంటి నుండి వెలువడే వ్యర్థాలను తడి, పొడి, సానిటరీ వేస్ట్ మరియు స్పెషల్ కేర్ వేస్ట్ అనే నాలుగు వర్గాలకు వేరు చేసి పర్యావరణ హక్కులను కాపాడే విధంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. కొత్త నిర్మాణాలకు వర్షపు నీ?? నిలకడ నుండి రక్షించుకునే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచిస్తారు. అంతేకాకుండా సమస్తులు స్వచ్ఛ ప్లాస్టిక్ బ్యాన్‌కు ప్రమాణం చేస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్న ఆహ్వానాన్ని చేశారు. కనిపించిన కార్యక్రమాల్లో స్పెషల్ వార్డు సభల ప్రచారపత్రాలు విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేయబడినవి. కార్యక్రమంలో ప్రభుత్వం ద్వారా లభించిన పథకాల లబ్ధిదారులు కూడా వారి సూచనలు పంచుకున్నారు. వారం ప్రజల నుంచి వివిధ ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలకు సూచనలు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో :
6వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసురాజు,
8వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్,
9వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,
మండల ఓ.ఇ.ూ, విద్యుత్ శాఖ ం.ఇ,
8వ వార్డు సలహాదారు మజార్ మొయినుదీన్,
కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు వెంప?? శ్రీనివాస్,
పట్టణ ప్రముఖులు చీదళ్ళ లింగయ్య, నేర్మటి వెంకటరెడ్డి, సపావత్ పాండు నాయక్, ఎండి నజీరుద్దీన్, పొదిల కృష్ణ,వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు (ఆర్.పి), మహిళలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బిఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు



**హాలియా (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏడవ వార్డు ఇంచార్జ్ చిట్టిపోలు శ్రీనివాసులు గారి జన్మదిన వేడుకలు హాలియా పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. పండుగను సేవా కార్యక్రమాలతో ప్రతిష్టాత్మకంగా జరుపుకొని స్థానికులు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీనివాసులు గారు ప్రధానంగా రెండు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎండలు తీవ్రమైన సమయంలో పట్టణ ప్రధాన బస్టాండ్, కూడళ్లు, జనసంఘానికి చెందిన ఆటో డ్రైవర్లు, కార్మికులు వరకు సుమారు 500 మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేసి వారికి తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించారు. అలాగే మతవ్యవస్థలేని నిరాశ్రయులకు, అనాథలకు స్వయంగా అన్నదానం చేసి ఆహారసేవ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి హాలియా మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, యువనేతలు మరియు పార్టీలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాసులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు: "చిట్టిపోలు శ్రీనివాసులు గారు ఏడవ వార్డులో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. కేసీఆర్ గారి నాయకత్వంలో, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారి స్ఫూర్తితో పేదలకు సేవ చేస్తున్నారు. ఇలాంటి నాయకులు పార్టీకి బలం."శుభాకాంక్షలపై స్పందిస్తూ శ్రీనివాసులు గారు చెప్పారు: "నా జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. పదవులు శాశ్వతం కావు; చేసిన సేవే శాశ్వతం. కేసీఆర్ గారు, కేటీఆర్ గారు, నోముల భగత్ కుమార్ గారు చూపిన బాటలో నడిచి ఏడవ వార్డు మరియు హాలియా పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తాను. నా పుట్టినరోజును సేవా దినంగా జరుపుకోవడం చాలా సంతోషం. ఈ కార్యక్రమంలో హజారిగూడెం సర్పంచ్ భాస్కర్ రెడ్డి సురభి రాంబాబు. కూరాకు రవి యాదవ్. అనుమల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలా సైదులు. బచ్చు వెంకన్న. మంచుకొండ ప్రభాకర్. మంచుకొండ వెంకటేశ్వర్లు కొండూరు వెంకటేశ్వర్లు మహేష్ నాగరాజు ఉదయ్ హాలియా క్లబ్బు అధ్యక్షులు పుట్టుమత్తు వెంకటేష్ వెంకటేశ్వర్లు గం దే మహేష్ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల అభిప్రాయాలు, సమస్యలపై చర్చ



**వలిగొండ,జున్ 6 (జనం సాక్షి ):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు జరగనున్న నేపథ్యంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జలందర్ రెడ్డి నాతాళ్ళగూడెం, వలిగొండ, దాసిరెడ్డిగూడెం గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమైన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అలాగే ఆయా పథకాల అమలు తీరును సమీక్షించి, లబ్ధిదారులు పొందిన ప్రయోజనాలపై ఆరా తీశారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను తెలుసుకుని సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు పంట అవశేషాల (స్టబుల్) దహనాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దశరథ నాయక్, సబ్ ఇన్‌స్పెక్టర్ యుగందర్, మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, ఏపీఓ పరశురాములు ,ఏపీఎం, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ఇరిగేషన్ శాఖల సహాయ ఇంజినీర్లు, దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గోపి, ఉప సర్పంచ్ రావుల ధనమ్మ పద్మ రెడ్డి, వార్డ్ నెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్, రాపోలు మల్లేష్, కునపూరిచిన్న శ్రీశైలం, బాలగోని నరసింహా, కార్యదర్శి అపర్ణ, ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

- పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం
- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**కల్లూరు జూన్ 06 (జనంసాక్షి)**
కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో మత్స్య సహకార సంఘానికి చెందిన 46 మంది నూతన సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన మత్స్య సహకార సంఘం గుర్తింపు కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ శనివారం పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, మత్స్యకారుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి మెరుగు దల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సంఘాల బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు. అనంతరం కల్లూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల రైతు వేదికలో జరిగిన కార్య క్రమంలో పలువురు లబ్ధిదారు లకు మంజూరి అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇదే సందర్భంలో పలువురు రైతులు తమ సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కల్లూరు తాసిల్దార్ కార్యాలయం చేరుకొని తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావుతో మాట్లాడా రు ప్రజలకు సంబంధించిన రెవిన్యూసమస్యల పరిష్కారంలో ర అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కల్లూరు టౌన్ కమిటీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి కుక్క, నాగమ్మ, కాటమనేని బాబురావు, తూము నరసింహారావు, వల్లభనేని అప్పారావు, ఆళ్లకుంట నరసింహారావు, యువజన నాయకులు ధరావత్ రవికుమార్ మత్స్య సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మర్సకట్ల బాలశౌరి, రెవెన్యూ అధికారులు, పలువురు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘ నాయకులు, సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జనం సాక్షి "కథనంతో వాల్ మరామ్మత్తులు

### తాగునీటి సరఫరా పునరుద్ధరణ



**పెనుబల్లి, జూన్ 6(జనంసాక్షి) :**
పెనుబల్లి మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు తాగునీరు అందించే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పంపింగ్ వాల్ కు మరా మ్మత్తులు చేయటంతో తిరిగి నీటి సరఫరా జరుగుతోంది. పంపింగ్ వాల్ పాడైపోయి సుమారు 15 రోజులు గడిచినా మిషన్ భగీరథ అధికారులు కనీసం పట్టించుకోక పోవడంతో 15 రోజులపాటు నీటి సరఫరా నిలిచిపోయాయి. " జనంసాక్షి "వార్తా పత్రికలో బుధవారం "పాడైపోయిన మిషన్ భగీరథ పంపింగ్ వాల్" "పట్టించు కోని అధికారులు" శీర్షికతో వచ్చిన వార్తకు స్పందించిన భగీరథ అధికారులు శనివారం సిబ్బంది ద్వారా పంపింగ్ వాల్ కు మరామత్తులు చేయించారు. వాల్ లొ పాడైపోయిన షట్టర్ ను తొలగించి నూతన షట్టర్ ను వేయడం జరిగింది. ప్రమాదకరమైన ఎండలు ఉన్న మే నెలలో భగీరథ నీళ్లు ఆగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కనీసం పట్టించుకోని అధికారులపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్త చేస్తున్నారు. పంచాయితీ కార్యదర్శి ద్వారా స్థానిక ఎండిఓఅన్నపూర్ణ సమస్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రశ్నిస్తే కేసులు.. వార్త రాస్తే నేరమా..?

## అక్రమ కేసులపై డీఎస్పీకి ఫిర్యాదు

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న అక్రమ కేసులు

### ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్

**మర్రిగూడ, జూన్ 6 (జనంసాక్షి)**
ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, బాధితులు వెల్లడించిన ఆరోపణల ఆధారంగా వార్త ప్రచురించిన విలేఖరిపై, అలాగే ఆ వార్తలు, బాధితులు విడుదల చేసిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేసిన ప్రజా సంఘాల నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ ఏఐవైఎఫ్ నాయకులు డీఎస్పీకి ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ మాట్లాడుతూ, బాధితులు చేసిన ఆరోపణల మేరకు పేరు ప్రస్తావించకుండా వార్త ప్రచురించిన విలేఖరిపై కేసు నమోదు చేయడం దురదృష్టకరమని అన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అని, బాధితుల వాదనలను వార్తగా ప్రచురించడం నేరంగా పరిగణించరాదని పేర్కొన్నారు. అదేవిధంగా, బాధితులు స్వయంగా విడుదల చేసిన వీడియోలు, ఇప్పటికే ప్రచురితమైన వార్తలను సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేసినందుకు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శిపై కేసు నమోదు చేయడం భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని విమర్శించారు. క్రైమ్ నంబర్ 90/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 353(1), 353(2), 3(5) ప్రకారం కేసులు నమోదు చేయడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా, ప్రజా సంఘాలు ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నాయని, ఆ హక్కును అణిచివేసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. విలేఖరులు, ప్రజా సంఘాల నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఫిర్యాదులు, అక్రమ నేరారోపణలు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ప్రయత్నాలను ఏఐవైఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇటువంటి చర్యలను సహించబోమని బూడిద సురేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, ఏఐవైఎఫ్ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, ఏఐవైఎఫ్ నాయకులు మైలారపు గిరి తదితరులు పాల్గొన్నారు.






కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల జగదీశ్ కుమారుడు కోట్ల జతిన్ కుమార్ అతి చిన్న వయస్సులో గుండెపోటుతో మరణించడం అత్యంత బాధాకరం అని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ అన్నారు. అనంతరం చిన్నారి బాలుడు మృతదేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి కోట్ల జగదీష్ దంపతులను ఓదార్చారు. వారివెంట సినియర్ నాయకులు కేసాని లింగారెడ్డి, గాజుల రాజేష్,ముడిగ శేఖర్ యాదవ్, రమావత్ రమేష్, వెంకటేష్, తోటపల్లి శ్రీను, బోడ శ్రీను, నేనావత్ నాగార్జున, దేవావత్ నిరంజన్ తదితరులు ఉన్నారు.
**కొండమల్లేపల్లి, జనంసాక్షి.**



అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం అనేది మహాదానమని డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. శనివారం హుజూర్ నగర్‌లోని సింధు హాస్పిటల్‌లో అమరవరం గ్రామానికి చెందిన ఓ మహిళకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమవడంతో, సమాచారం అందుకున్న వెంటనే దగ్గుపాటి రాజేష్ స్పందించి రక్తదానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.
హుజూర్ నగర్ జనంసాక్షి..

## సమస్యల పరిష్కారం కొరకే వార్డు సభలు

### వార్డు సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన

**దేవరకొండ, జూన్ 06(జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శనివారం 11 వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ షేక్ నవీద్ ఆధ్వర్యంలో వార్డుసభ సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక చైర్పర్సన్ పూన్న శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. చైర్ పర్సన్ శైలజ మాట్లాడుతూ పర్యావరణ, పారిశుద్యం పరిశుభ్రత, ఇంకుడు గుంతలు ఏర్పాటు గురించి ప్రసంగించారు. రాబోవు వర్షాకాలం సన్నద్ధతలో భాగంగా శిధిలావస్థలో ఉన్న ఇండ్ల తొలగింపు మరియు రోడ్ల వెంట నీరు నిల్వ ఉండకుండా, కంపచెట్ల తొలగింపు, మురికి కాలువలు పూడిక తొలగింపు గురించి మరియు రాబోవు వర్షాకాలంలో వర్షస్థాయి తక్కువగా నమోదు అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు తెలియజేయడం వలన ప్రజలు నీటినీ పొదుపుగా వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలలో చెత్త వేయకూడదని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలకు సహకరించాలని ప్రజలకు సూచించారు. అలాగే తాగునీటిని మరిగించి తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , టీపీఓ వర్షిత , వార్డు ఆఫీసర్ నజీర్, ఆర్పీ హేమలత, అంగన్వాడీ టీచర్ పద్మా అలాగే వార్డు నాయకులు మొహమ్మద్ సాదిక్, కామోజీ మురళి, శ్రీను, బాలయ్య, మొహమ్మద్ ఇలియాజ్, మొహమ్మద్ గౌస్, వెంకటేష్, రమణ, నర్సమ్మ, నజియా బేగం మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభం

### గుర్రంపోడులో వైభవంగా ప్రారంభోత్సవం : భారీగా తరలివచ్చిన శ్రేణులు

**గుర్రంపోడు: జూన్ 06,(జనంసాక్షి)**

గుర్రంపోడు మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో బొడ్రాయి ఎదురుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నూతన క్యాంపు కార్యాలయాన్ని శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. కార్యాలయంలో గోపాల్ రెడ్డి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు పార్టీ శ్రేణులు గజమాలలతో, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికాయి.ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల సమస్యలను త్వరితగతిన తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడానికే ఈ క్యాంపు కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి ఈ కార్యాలయం ప్రధాన వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మండల ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కునుకుంట్ల రాజేష్ రెడ్డి, తేలుకుంట్ల కురుమారెడ్డి, వేముల యాదయ్య, వార్డు సభ్యులు షేక్ అమీర్, మేక రఘుపతి రెడ్డి, వెలదండ వెంకట్ రెడ్డి, వెలదండ పిచ్చిరెడ్డి, యమ్మని సతీష్ వర్మ, నల్ల శ్రీరాములు, నామిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, అందుగుల స్వరణ్ తదితర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చండూరులో పేకాట రాజాళ్ల గుట్టు రట్టు..

### లాడ్జిపై పోలీసుల మెరుపు దాడి, ఏడుగురు అరెస్ట్!

**చండూరు జూన్ 6 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీలో స్థానిక లాడ్జిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం రాత్రి మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.ప్రస్తుతం చండూరు ఎస్సై సెలవులో ఉండటంతో, గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి ఇక్కడి బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి స్థానిక ఒక లాడ్జిలో కొంతమంది చేరి పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు ఖచ్చితమైన సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి, చండూరు హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములుతో కలిసి సదరు లాడ్జిపై హఠాత్తుగా దాడి (రైడ్) చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతూ.. రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 8,300/- నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.మండల పరిధిలో ఎక్కడైనా ఎవరైనా పేకాట ఆడటంతో పాటు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. చట్టవ్యతిరేక పనుల గురించి పోలీసులకు సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, కాబట్టి ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.






## వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు..

### కలెక్టర్ సంచలన నిర్ణయం తో తల్లిదండ్రులకు న్యాయం

**జనంసాక్షి, మిర్యాలగూడ :**

వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రులను కన్న కొడుకు పట్టించుకోకపోవడం తో జిల్లా కలెక్టర్ సంచలన నిర్ణయం తీసుకొని న్యాయం చేసిన సంఘటన మిర్యాలగూడ పట్టణం లో చోటుచేసుకుంది.మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన వింజం చంద్రకళ , రమణారెడ్డి లు 70సంవత్సరాల వయో వృద్దులు. వారికి ఇద్దరు కుమారులు, ఒక్క కుమార్తె కలదు.వారి ముగ్గరికి చదువు చెప్పించి పెళ్లిళ్లు చేయడం జరిగింది. వీరికి నేరేడుచర్ల మండలం ఇంజంవారిగూడెం లో వ్యవసాయ భూమి, హౌసింగ్ బోర్డు లో ఒక నివాస గృహము కలదు. వారి పేరు మీద కల ఇంటిలో తన కుమారుడు ఉంటూ అందులోకి తల్లిదండ్రులను రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తు వున్నాడు.అనారోగ్య సమస్యలు, మోకాళ్ళ నొప్పులతో వృద్ధ దంపతులు ఆర్డీవో ట్రిబ్యునల్, అప్పిలేట్ ట్రిబ్యునల్,సీనియర్ సిటీజెన్స్ చట్టాన్ని ఆశ్రాయించారు.2007 వయో వృద్ధుల చట్టాన్ని అనుసరించి జిల్లా కలెక్టర్ వారికీ ఇంటిని స్వాధీన పరచాలని ఉత్తర్వులు జరిచేయడం జరిగింది.ఇట్టి ఉత్తర్వులను అమలు పరచాలని స్థానిక ఆర్డీవో ని ఆదేశించగా మున్సి పల్ కమిషనర్ నర్రా శ్రీజ, వన్ టౌన్ సీఐ నాగాభూషన్ రావు,తహసీల్దార్ శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులతో కలిసి ఈ రోజు వయో వృద్ధులను ఆ ఇంటిలో ఉంచడం జరిగింది. కలెక్టర్ సంచలన నిర్ణయం తో ఆ వృద్ధ దంపతులకు న్యాయం జరిగినది.



## విత్తనాలను యమ్ఆర్పి ధరలకే విక్రయించాలి

### మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి

**పాలకవీడు (జనంసాక్షి)**

మండల పరిధిలోని విత్తన దుకాణాలను మండల విత్తన టాస్క్ ఫోర్స్ బృందంలో భాగంగా బి కళ్యాణ్ చక్రవర్తి, మండల వ్యవసాయ అధికారి పాలకీడు, ఎస్ఐ కోటేష్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా జాన్పాడు గ్రామంలోని లక్ష్మీ శ్రీనివాస పెస్టిసైడ్స్ షాపును సందర్శించి, అక్కడ ఉన్న స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం దుకాణంలోని విత్తనాల ప్యాకెట్లను,ముఖ్యంగా పత్తి విత్తనాలను, వాటికి సంబంధించిన బిల్లులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను కేవలం యమ్ఆర్,పి ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు దుకాణదారులు తప్పనిసరిగా రశీదులు (బిల్లులు) ఇవ్వాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు గుర్తింపు పొందిన అధికారిక డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు.ఎస్ఐ కోటేష్ మాట్లాడుతూ గ్రామాల్లోకి వచ్చి 'బీటీ-3 విత్తనాలు'అని నమ్మబలికి, నకిలీ విత్తనాలతో మోసం చేసే వారిని నమ్మి మోసపోవద్దు.అలాంటి వారి దగ్గర ఎలాంటి విత్తనాలు కొనకూడదన్నారు. రైతులందరూ విధిగా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.రాయితీపై జీలుగు విత్తనాలు అందుబాటులో కలవని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.

## డాక్టర్ కోడి శ్రీనివాసులు సహకారంతో.. నేడు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపు



**చండూరు, జూన్ 6 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీ లో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సహకారంతో ఆదివారం రోజు స్టార్ హాస్పిటల్స్ హైదరాబాదు వారిచే చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు, డాక్టర్ శిరీష బ్రెస్ట్ శస్త్ర శిక్షిస్తా నిపుణులు గార్లచే ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు సాధారణ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్ లాంటి వాటిని స్క్రీనింగ్ ఇట్టి క్యాన్సర్ పరీక్షలకు విరామయి స్కాన్, పాప్ సమీర్ టెస్ట్, వి ఐ లాంటి టెస్టులు అవసరమైన వారికి ఉచితంగా అందించబడతాయి. ఈ క్యాంపు నందు సిగరెట్, బీడీ అలవాటు ఉన్నవారికి, పాన్, గుట్కా, జర్దా, వక్కలు నమిలే వారికి, కుటుంబంలో క్యాన్సర్ హిస్టరీ ఉన్నవారు, రక్తహీనత కలిగిన వారు, మలంలో రక్తము లేదా రక్త చారికలు వచ్చేవారు, అధిక మలబద్ధకం ఉన్నవారు, ఆకలి మందగించడం, బరువు తగ్గేయడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడేవారు, రెగ్యులర్గా ఆల్కహాల్ తీసుకునేవారు, మూత్రంలో రక్తం పడేవారు, అధిక తలనొప్పి, వాంతులు, చూపు మందగించడం మొదలైన లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపు నందు డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరి వెంట కర్నాటి శ్రీనివాసులు, చిలుకూరి అశోక్ లు ఉన్నారు.

## విబి -జి రామ్ జి కింద 125 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలి: ధరావత్ రవీందర్ నాయక్

**మేళ్లచెరువు జనంసాక్షి :**



మేళ్ల చెరువు మండలంలోని హేమ్లా తండా గ్రామ పంచాయతీ పరిధిలో వీబీ-జి రామ్ జీ పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం రెండు వారాల పాటు మాత్రమే పనులు అందిస్తున్నారని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడం, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం లక్ష్యాలకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో పనుల కల్పన జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. నిర్దేశిత 125 రోజుల ఉపాధి అందకపోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా యని తెలిపారు. అందువల్ల సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీబీ-జి రామ్ కింద అర్హులైన ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయిలో 125 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పథకం అమలులో ఉన్న లోపాలను సరిదిద్ది, కూలీలకు నిరంతర ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



మండల పరిధిలోని బోటిమిది తండాకు చెందిన బీల్యా నాయక్ ప్రియ శిష్యుడు జైపాల్ నాయక్ జన్మదినం సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్.అనంతరం జైపాల్ నాయక్ నిండు నూరేళ్లు సంతోషంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు బాస్కర్ నాయక్, సుమన్, గోవిందర్, శివ, వంశి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి